




పెన్షన్ సమస్యను పరిష్కరించాలి

ప్రజాశక్తి-నెల్లూరు : ఆర్‌టిసిలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన వారికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న పెన్షన్ కేసులను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఆర్‌టిసి రిటైర్డు ఎంప్లాయిస్ జిల్లా కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం నగరంలోని ఆర్‌టిసి ఆర్‌ఎం కార్యాలయం ఎదుట రిటైర్డు ఉద్యోగులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్‌టిసి రిటైర్డు ఎంప్లాయిస్ జిల్లా కమిటీ నాయకులు మాట్లాడుతూ 2020, 2021లో రిటైర్డ్ అయి మృతిచెందిన వారికి సంబంధించి సెటిల్ మెంట్ డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రాడ్యూటీ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారించాలన్నారు. రిటైర్డు ఉద్యోగులు మరణించిన సమయంలో మట్టి ఖర్చులు రూ. 25 వేలు అందజేయాలన్నారు.



ధర్నా చేస్తున్న ఉద్యోగులు

ప్రభుత్వోద్యోగులు, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లకు 'కూలి'

'ఉపాధి'లో అవినీతి పంది కొక్కులు..!

ఉపాధి హామీ చట్టంలో అవినీతి పందికొక్కులు పడి తింటున్నాయి..అధికారపార్టీ నేతల ఆదేశాలతో కొందరు కింద స్థాయి అధికారులు సహకారంతో పేదలకు అందాల్సిన ఉపాధి పనులు, నిధులను కిమ్మనకుండా తినేస్తున్నారు..నిరుపేదలకు వంద రోజులు పనులు కల్పించడానికి ఏర్పాటు చేసిన ఈ పథకంలో అసలు ఎండలో పని చేయకుండా కేవలం జాబ్ కార్డులు సృష్టించుకొని మింగేస్తున్నారు..ప్రభుత్వ ఉద్యోగం చేసే వారికి, హైదరాబాద్‌లో స్టాఫ్‌వేర్ ఉద్యోగం చేసేవారికి, పెద్ద రైతులకు ఈ పథకాన్ని అమలు పరుస్తుతున్నారు. మా కడుపు మండుతోంది. పనులు కల్పించండి అని ప్రాథేయపడ్డా పనుల్లేవు. ఇదంతా జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలోని ఇందుకూరుపేట మండంలోని నిడుముసలి, ఇతర ప్రాంతాల్లో యథేచ్ఛగా సాగుతోంది. "ప్రజాశక్తి" పరిశీలనలో వింతైనా, విచిత్రమై, మైండ్ బ్లాక్ అయి విషయాలు బయటపడ్డాయి..

- ○పేదలకు పనుల్లేవ్..పెద్దలకు నగదు ఇస్తున్నారు
- ○అధికారపార్టీ నేతల అండదండలు
- ○అధికారులు మౌననిద్ర

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేద ప్రజలకు పనులు కల్పించి, కుటుంబ పోషణకు ఉపయోగపడుతుందని 2009లో ఈ పథకం అమలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని నీరూగార్చేలా చేస్తుంది. కనీస వసతులు కల్పించడం లేదు. ఏడాదిలో వంద రోజులు పనిదినాలు కల్పించాల్సి ఉంటుంది. జిల్లా వ్యాపితంగా ఉపాధి హామీ పనులు సాగుతున్నాయి. ప్రస్తుతం 3.20 లక్షల జాబ్‌కార్డులు అధికారులు జారీ చేశారు. ఇక్కడే అధికారపార్టీ నేతలు చెప్పిన వ్యక్తులు ఫీల్డ్ అసిస్టెంట్స్‌లు జాబ్‌కార్డులు మంజూరు చేస్తున్నారు. గ్రామాల్లో పెద్ద రైతులు, ప్రభుత్వ ఉద్యోగులు, బెంగుళూరు, హైదరాబాద్ వంటి ప్రాంతాల్లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేసేవారికి జాబ్‌కార్డులు మంజూరుచేసినట్లు తెలుస్తోంది. వీరు పనులకు వెళ్లకుండానే బ్యాంక్ ఖాతాల్లో వేలకు వేల రూపాయలు జమ చేస్తున్నారు. నిరుపేదలు పనులు కావాలంటే మాత్రం సవాలక్ష ఆంక్షలు చెబుతున్నారు. గ్రామాల్లో ఉండే అధికారపార్టీ నేతల వత్తిళ్లతో కింద స్థాయి అధికారులు ఈ తంతు సాగి స్తున్నట్లు తెలుస్తోంది. మండల, జిల్లా స్థాయి అధికారులు పట్టించు కోకపోవడంతో గ్రామాల్లో అవినీతి యథేచ్ఛగా సాగుతోంది. గతంలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో టెంట్లు, మజ్జిగ, మంచినీరు సరఫరా చేస్తుంటే, ప్రస్తుతం అలాంటి ఏమీ కనిపించడం లేదు. ఇళ్ల వద్ద నుంచి మంచినీరు తీసుకెళ తున్నారు. మెడికల్ కిట్స్ కనిపించడం లేదు. ఉపాధి హామీ పథకం ఉత్తుత్తి పథకంగా కనిపిస్తోంది..


ఎండలో వెళ్తున్న ఉపాధి కూలీలు

ప్రభుత్వోద్యోగులు, సాఫ్ట్‌వేర్స్‌కు "ఉపాధి" హామీ..!

ప్రభుత్వ ఉద్యోగులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు ఉపాధి హామీ పథకం అమలు చేస్తున్నారు. వినడానికి వింతగా ఉన్న వాస్తవం. ఇందు కూరుపేట మండలం, నిడుముసలి గ్రామంలో ఉపాధి హామీలో భారీ అవినీతి బయటపడింది. ఇక్కడ నిరుపేదలకు పనులు కల్పిం చడానికి ముందుకు రాని ఉపాధి సిబ్బంది. పెద్దలకు భారీ మొత్తంలో నగదు జమచేశారు. అసలు ఉపాధి పనులకు ఎప్పుడు రాని వ్యక్తులు బ్యాంకుల్లో భారీగా నగదు పడినట్లు తెలుస్తోంది. 34 మంది పెద్దల బ్యాంకుల్లో ఉపాధి నిధులు కనిపిస్తున్నాయి. జాబ్ కార్డు నెంబర్ 1046. రామచంద్రయ్య ఇతను దేవా దాయశాఖలో ఉద్యోగి, ఆయన ఖాతాల్లో రూ.21,102 జమ చేశారు. జాబ్‌కార్డు 10377 సునీత హైదరాబాద్‌లో స్టాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆమె ఖాతాల్లో రూ.43,042 జమచేశారు. జాబ్‌కార్డు 10096 గోపాల్‌రెడ్డి చేపలసాగు చేసే రైతు ఆయన ఖాతాల్లో రూ.12,953, జాబ్‌కార్డు 10414 యానాది రెడ్డి చేపలసాగు రూ.24,238, బాజ్‌కార్డు 10390 నిరంజన్ గ్యాస్ గోదాము మేనేజర్ రూ.44,343, జాబ్‌కార్డు 10430 శివకుమార్ రొయ్య ఫీడ్ వ్యాపారం ఆయన ఖాతాల్లో రూ.56,942 జమ చేశారు. ఇదే కాకుండా అసలు ఉపాధి పనులకు ఏ రోజు వెళ్లని అనేక మం ది మహిళల పేర్లపైనా బ్యాంక్ ఖాతాల్లో జమ చేస నట్లు తెలిసింది. కృష్ణవేణి రూ.48,115, జ్యోతి సుబ్బమ్మ రూ. 36,984, ఇలా ఒక్క గ్రామంలోనే 2021-22 సంవత్స రంలో సుమారు రూ.6, 21,142 వివిధ ఖాతాల్లో జమచేసినట్లు తెలుస్తోంది. కష్టపడి పనిచేసేవారికి పనులు లేవు. నగదు వారానికి రూ.1200 వరకు వస్తుండగా, అసలు పనులకు వెళ్లని వారికి ఉపాధి నగదు రావడంపై కూలీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి హామీ పథకాన్ని పర్యవేక్షిం చాల్సిన అధి కారులు ఏం చేస్తున్నారో తెలియడం లేదు.ఈ అవి నీతిలో వారి పాత్రపైనా అనుమానాలు కలుగుతున్నాయి..


ఉపాధి పనుల్లో నిమగ్నమైన కూలీలు

మాకు పనులు లేవంటున్నారు..

ఎల్లు పద్మ



మేం దళితులం, మాకు వ్యవసాయ పనులు కూడా ఉండడం లేదు. అందుకే ఉపాధి హామీ పనులకు వెళుతున్నాం. మాకు పనులు పెట్టడం లేదు. పనులు లేవంటున్నారు. ఏడాదికి 6 వారాలు మాత్రమే పనులు చూపిస్తున్నారు. అసలు ఎప్పుడు పనులకు రాని, ఎప్పుడు కూలీలుగా చూడని వ్యక్తుల ఖాతాల్లో మాత్రం ఉపాధి నగదు జమ చేస్తున్నారు. దీనిపై అధికారులు విచారణ జరిపించాలి. ఇక్కడ అధికారులకు చెప్పినా స్థానిక అధికార పార్టీ నేతలకు భయపడి ఏం మాట్లాడడం లేదు.. పేదల కోసం పెట్టిన ఈపథకం పెద్దలకు వరంగా మారుతోంది..

ఉపాధి పనులు చేయకుండానే నగదు ఇస్తున్నారు..

ఎ.నాగరాజు



ఉపాధి పథకం నిరుపేదల కోసం ప్రవేశపెట్టారు. వంద రోజులు పనులు కల్పించాలని చెబుతున్నా మాకు చూపిం చడం లేదు. కొందరికి మాత్రమే పనులు ఇస్తున్నారు. మా గ్రామంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగింది. మేం ఏ రోజులు ఉపాధి పనుల్లో చూడని వ్యక్తులకు నగదు వస్తుంది. ఎలా వస్తుందో తెలియడం లేదు. ఎపిఒకు చెప్పినా పట్టించుకోవడం లేదు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని విచారణ జరిపితే నిజాలు బయటపడుతాయి. ఇలాగే ఉంటే ఉపాధి పథకం ఉద్దేశం నీరూగారి పోతుంది..

కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్

ప్రజాశక్తి-నెల్లూరు

ఎన్నికల సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీల్లో భాగంగా మున్సిపల్ కార్మికులందరినీ వెంటనే రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం నగర పరిధిలోని తడికల బజాజ్ సెంటర్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు నిరసన, ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నగర కమిటీ గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు మాట్లాడారు. నగరపాలక సంస్థలో పనిచేయుచున్న వివిధ విభాగాలలోని కార్మికుల, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.నిరసన కార్యక్రమాల్లో భాగంగా తడికల బజార్ సెంటర్ వద్ద 3,4,5,6,7,8,9 డివిజన్లలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులు ధర్నా చేపట్టారు. కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారం మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని లేని పక్షంలో ఆందోళన పోరాటాలు ఉదతం చేస్తామని హెచ్చరించారు. డివైఎఫ్ఐ నగర కార్యదర్శి బిపి నరసింహ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి ఎం అశోక్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు చిరంజీవి,శ్రీనివాసులు,కష్ణ, సలోమి, కొండమ్మ, చిన్నమ్మ, రత్నం పాల్గొన్నారు.



ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న కత్తి శ్రీనివాసులు

'స్పందన' అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-నెల్లూరు

జగనన్నకు చెబుదాం (స్పందన) అర్జీలపై ప్రత్యేక దష్టి సారించి, సత్వరమే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో డిఆర్ఒ వెంకట నారాయణమ్మతో కలిసి జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరిం చారు. జెడ్‌పి సిఇఒ చిరంజీవి, డిఆర్‌డిఎ మెప్మా, హౌసింగ్, ఐసిడిఎస్ పిడిలు కె. సాంబశివారెడ్డి, రవీంద్ర, వెంకట దాస్, సౌజన్య, డిఎంహెచ్వో పెంచలయ్య, డిపిఒ సుస్మిత, డిఒఒ గంగాభవాని తదితరులు ఉన్నారు.

కమిషనర్ కార్యాలయంలో.. ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జరుగుతున్న స్పందన కార్యక్రమంలో అందుకున్న విజ్ఞప్తులకు నిబద్ధతతో పరిష్కారాలు అందించాలని, సమస్యలు పునరావతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ సూచించారు. కార్యాలయంలోని ఎ.పి.జె అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన స్పందన వేదికలో కమిషనర్ పాల్గొని "డయల్ యువర్ కమిషనర్" కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వచ్చిన ఫోన్ కాల్స్ ను నేరుగా మాట్లాడారు. వివిధ సమస్యలపై వచ్చిన 13 ఫిర్యాదులను కమిషనర్ సంబంధిత విభాగం అధికారులకు తెలియజేసి సూచించిన గడువులోపు నాణ్యమైన పరిష్కారం అందించాలని ఆదేశించారు. 36 అర్జీలను కమిషనర్ స్వీకరించారు.


అర్జీలు స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టర్

ఎస్‌పి కార్యాలయంలో.. ప్రజా సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'స్పందన' కార్యక్రమం నిర్వహిస్తుందని, ఈ నేపథ్యంలో ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఎస్‌పి కె.తిరుమలేశ్వరరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఎస్‌పి కార్యాలయంలో నిర్వహించిన 'స్పందన' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ 94 ఫిర్యాదులు స్వీకరించామన్నారు. స్పందన కార్యక్రమానికి సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు అందరికీ మధ్యాహ్న భోజనాలు, దాహార్తి తీర్చు కొనేందుకు మజ్జిగ అందజేసే ఏర్పాటు చేశామన్నారు. పోలీసు శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

రామాయపట్నం పోర్టుకు రైల్వే లైన్

ప్రజాశక్తి -గుడ్లూరు : రామాయపట్నం ఓడరేవు దగ్గరకి గుడ్లూరు మండలం తెట్టు దగ్గర నుంచి సాలిపేట వరకు సమీపంలో ఉన్న సాలిపేటకి రైల్వే లైను నిర్మాణ పనులు ప్రారంభించినట్లు పోర్టు నిర్వాహకులు తెలిపారు.తెట్టు రైల్వే స్టేషన్ దగ్గర నుంచి 8 కిలోమీటర్లు వెదురు ఫారెస్ట్ భూమిలో నుంచి ఈ రైల్వే లైన్ పనుల కోసం నేల చదును చేశారు. ఎనిమిది కిలోమీటర్ల లైన్ పూర్తి కాగానే రామాయపట్నం పోర్టుకి అనుసం ధానించనున్నట్లు వారు తెలిపారు. పోర్టు నిర్మాణం కోసం కేటాయించిన నిధుల్లోనే ఖర్చు చేసి రైల్వే లైన్ ఇచ్చారు. వేగంగా పూర్తి చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు కాంట్రాక్టర్ తెలిపారు. ఓడరేవులో నుంచి సరుకులు రవాణా చేయడానికి గూడ్స్ రైలు ద్వారా పంపించేందుకు ఎగుమతి చేసేందుకు ఉపయోగిస్తామన్నారు మరోవైపు పోర్టు నిర్మాణ పనులు వేగంగా తాగుతున్నాయి.

వేసవి శిక్షణ తరగతులు

ప్రజాశక్తి -ఉలవపాడు : ఉలవపాడు శాఖా గ్రంధాలయంలో వేసవి శిక్షణా తరగతుల్లో సోమవారం 43 మంది విద్యార్థులు పాల్గొన్నారు. భారతంలో కర్ణుడు పాత్ర వివరించి అనంతరం జాతీయ నాయకుల జీవిచరిత్ర అనే అంశం మీద వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఇందులో గెలుపొందిన విజేతలకు వారం చివరి రోజు ఆదివారం శ్రీ దేవరపల్లి వెంకట కష్ణారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమార్తె కోటిరెడ్డి సుచరిత రెడ్డి బహుమతులు అందజేస్తారు. వేసవిలో విద్యార్థులకు చల్లటి పానీయం అందించినందుకు వారికి గ్రంధపాలకుడు డి.కోటేశ్వరరావు హదయ పూర్వక కతజ్ఞతలు తెలిపారు.

విరాళం అందజేత

ప్రజాశక్తి -కందుకూరు : అంకమ్మ తల్లి దేవస్థానంలో అంకమ్మ తల్లి పాదాల కింద బీజాక్షరాలతో కూడిన బంగారు యంత్రం కోసం అనేకమంది దాతలు ఇప్పటికే కానుకగా ఇచ్చారు. సోమవారం కీర్తిశేషులు కమ్మ గోపి జ్ఞాపకార్థంగా భార్య సుధారాణి ఒక గ్రామ విలువ చేసే బంగారం నగదు రూపంలో రూ.6,216లు కుమార్తె ప్రవళిక కుమారుడు ప్రదీప్ చేతుల మీదగా యెనిమిరెడ్డి వెంకటరెడ్డికి అందజేశారు. మాదాల మాల్యాద్రి పాల్గొన్నారు.

విశ్వనాథ్‌రెడ్డి మృతి బాధాకరం

ప్రజాశక్తి-నెల్లూరు : భారతీయ సాహిత్యంలో తెలుగు కథను ఉన్నత శిఖరానికి చేర్చిన కథకుడు కేతు విశ్వనాథరెడ్డి మరణం సాహిత్య ప్రపంచానికి తీరని లోటని సాహితీ స్రవంతి జిల్లా కార్యదర్శి పి.గోపినాథ్ పేర్కొన్నారు. సోమవారం ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. సాహిత్య ప్రస్థానం మాస పత్రికకు వారు అనేక కథలు, వ్యాసాలు ఎన్నో అందించిన మహోన్నతడని కొనియాడారు.



సేవా రత్న అవార్డు అందజేత

ప్రజాశక్తి -కందుకూరు : సాధనిక జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో కళా జాతర దండోరా దాస్ నిర్వహించిన కార్యక్రమంలో బివి రమణకు అమ్మా వెల్ఫేర్ సొసైటీ ఆర్గనైజర్ దండరాదాసు, లింగ నాయుడు, మాజీ ఎస్.కె హుస్సేన్ ఎస్పి చేతులు మీదగా బివి రమణకు సేవా రత్న అవార్డు అందజేశారు. వివిధ సామాజిక కార్యక్రమాలు చేసినందుకు గానూ ఈ అవార్డు అందజేశారు. రమణకు పలువురు అభినందనలు తెలిపారు.

50 కేజీల గంజాయి పట్టివేత

ఆరుగురు అరెస్టు

ప్రజాశక్తి-నెల్లూరు

ఆంధ్ర -ఒడిశ్సా ప్రాంతం నుంచి చెన్నయ్‌కి గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న ముఠా సభ్యులు ఆరుగురిని పోలీసులు అదుపులోకి తీసుకోవడంతోపాటు 50 కేజీల గంజాయి, రెండు కార్లును సీజ్ చేసినట్లు ఎస్‌పి డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డి తెలిపారు. సోమవారం నగరంలోని ఉమేష్‌చంద్రా కాన్ఫరెన్స్‌హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో గంజాయి అక్రమరవాణా ముఠా అరెస్టుకు సంబంధించిన వివరాలు మీడియాకు వెల్లడించారు. పాడేరు ప్రాంతం నుంచి రెండు కార్లలో అనకాపల్లి జిల్లా, కూసర్లపూడి గ్రామానికి చెందిన గుములూరు అనంత శివప్రసాద్, వి.శరభవరం గ్రామానికి కామిరెడ్డి శ్రీను, కొత్త కోట గ్రామానికి చెందిన వీరపల్లి రాజు, విశాఖ పట్నం కు చెందిన గోరాసి రాజు, విజయనగరం జిల్లాకు చెందిన కాకర ప్రేమ్‌కుమార్, శ్రీకాకుళం జిల్లాకు చెందిన అంగ రాజేష్‌లను కావలి ప్రాంతానికి చెందిన పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నిందితుల నుంచి 50 కేజీల గంజాయి, రెండు కార్లును సీజ్ చేశామన్నారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో గుములూరు అనంత శివప్రసాద్, కామిరెడ్డి శ్రీను, అంగ రాజేష్‌లు పాత నేరస్థులే అన్నారు. ఈ కేసును చేదించడంలో కీలక పాత్ర పోషించిన కావలి రూరల్ సిఐ, సిబ్బందిని ఎస్‌పి , అడిషినల్ ఎస్‌పిలు అబినందించారు.


పట్టుబడ్డ గంజాయిని చూపుతున్న ఎస్‌పి

బ్రిజ్‌భూషణ్‌ను అరెస్టు చేయాల్సిందే..!

ప్రజాశక్తి-నెల్లూరు

మహిళా రెజ్లర్లపై వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్‌ను వెంటనే అరెస్టు చేయాలని అఖిల పక్ష నాయకుల ఆధ్వర్యంలో నగరంలో నిరసన చేపట్టారు. సోమవారం నగరంలోని విఆర్‌సి సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ సిరాజ్, ముస్లిం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జియా మాట్లాడారు. క్రీడాకారులను లైంగికంగా వేధిపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ ను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ దేశ రాజధాని ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద మహిళా క్రీడాకారులు నిరసన వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రధాని మోదీ ఒక ప్రక్క "బేటి పడావో, బేటి బచావో" అంటూనే మరొక వైపు మహిళలకు రక్షణ కల్పించడంలో చిత్తశుద్ధి కనపరచకపోవడం శోచనీయమన్నారు.. ప్రభుత్వం స్పందించి బిజెపి ఎంపిపై చర్యలు తీసుకోకపోతే రెజ్లింగ్ మహిళలకు న్యాయం జరిగే వరకూ పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఇన్సాఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అజీజ్, అహ్మద్, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా, జనసేన నాయకులు షబ్బీర్, ఎస్ డి పి ఐ నాయకులు, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు ఉస్మాన్, ఉమర్, హఫీజ్, అఫ్జల్, షబ్బీర్, కరిముల్లా, సుల్తాన్ ఉన్నారు.



ధర్నా చేస్తున్న నాయకులు

వలంటీర్లకు సన్మానం

ప్రజాశక్తి -ఉలవపాడు

ఉలవపాడు మండల పరిధిలోని సోమవారం కరేడు -1 కరేడు-2, కరేడు-3 గ్రామ సచివాలయలలో వాలంటీర్ల అభినందన సభ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కరేడు-3 గ్రామ సచివాలయంలో వాలంటీర్‌గా పనిచేస్తున్న రావినూతల ప్రభా కర్‌కు సేవా వజ్రం వచ్చినందున సత్కరించారు. సదరు కార్యక్రమంలో మండల పరిషత్ అభివద్ధి అధికారి ఎల్ చెంచమ్మ, మండల అధ్యక్షులు వాయల మస్తానమ్మ, కరేడు సర్పంచ్ చేవూరి వెంకటేశ్వర్లు ఉన్నారు.


వలేటివారిపాలెంలో..

ప్రజాశక్తి-వలేటివారిపాలెం

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా వలంటీర్లు బాధ్యత తీసుకోవాలని ఎంపిడిఒ షేక్ రఫీక్‌అహ్మద్ పేర్కొన్నారు. మండలంలోని పోలినేనిచెరువు, అయ్యావారిపల్లె గ్రామాల్లో వలంటీర్లకు అభినందన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఆయా పంచాయతీల్లోని వాలంటీర్లను సన్మానించారు. సచివాలయ సిబ్బంది, అయ్యావారిపల్లె సర్పంచ్ డేగా వెంకటేశ్వర్లు వైసిపి నాయకులు యాళ్ళ శివ కుమార్‌రెడ్డి, ఉపసర్పంచ్ మద్దులూరి కొండలరావు, మాజీ సర్పంచ్ ప్రగడ వెంకటేశ్వర్లు, చెన్నుబోయిన శ్రీనివాసులు, బచ్చు మాల్యాద్రి పాల్గొన్నారు.



ఉలవపాడులో...

కరపత్రం విడుదల

కందుకూరు : ఈ నెల 30న పలుకూరు గ్రామములో జరిగే కామ్రేడ్ పాండన్న స్మారక స్థూపావిష్కరణ కరపత్రం సోమవారం కందుకూరులో ఆవిష్కరించారు. స్మారక స్థూపా విష్కరణ నిర్వాహకులు, పిడిఎస్‌యు మాజీ రాష్ట్రప్రధాన కార్యదర్శి కటకం పాపయ్య మాట్లాడారు. శ్రీకాకుళ రైతాంగ పోరాట యోధుడు, కందుకూరు ప్రాంతంలో ప్రజల సమస్యలపై అనేక పోరాటాలు చేసిన గొప్ప నాయకుడు పాండన్న అని తెలిపారు. పిడిఎస్‌యు మాజీ రాష్ట్ర నాయకులు బి. వెంకటేశ్వర్లు, హాస్టల్ పూర్వవిద్యార్థుల సంఘం అధ్యక్షులు గౌడ పేరా కోటిలింగం, హాస్టల్ పూర్వ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శి కళ్ళ గుంట మోహనరావు మాట్లాడారు. పాలేటి కోటేశ్వరరావు, బాబు జగ్జీవన్ రావ్, టి పోతురాజు, దార్ల నరసింహం, దమ్ము థామస్, మాల కొండయ్య, రమణయ్య, వెంకట్రావు, డి మాల్యాద్రి తదితరులు ఉన్నారు.




రైతులకు అవగాహన కల్పిస్తున్న నాయకులు

రైతులకు అవగాహన

ప్రజాశక్తి -పొదలకూరు : రైతులు వ్యవసాయంలో డ్రోన్ పరికరాలను వాడాలని పొదలకూరు సబ్-డివిజన్ వ్యవసాయ శాఖ అధికారి శివ నాయక్ పేర్కొన్నారు. మండలంలోని తాటిపర్తి గ్రామంలో సోమవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన రైతులకు పలుసూచనలు సలహాలు ఇచ్చారు. రైతులు పొలంలో రసాయన మందులు పిచికారి చేయడానికి డ్రోన్ లను వాడాలని సూచించారు. డ్రోన్ పనిచేసే విధానం పై డెమో చూపించారు. రైతులు అడిగిన పలు సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. మండల వ్యవసాయ శాఖ అధికారి వాసు, గరుడ డ్రోన్ నెల్లూరు జిల్లా డీలర్లు, దండపాణి ఆగ్రోస్, కిసాన్ డ్రోన్ డిస్ట్రిబ్యూటర్స్, తాటిపర్తి, నల్లపాలెం, మహ్మదాపురం, విరువూరు ఆర్‌బికె సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరీ బాధ్యత


ప్రజాశక్తి - లింగసముద్రం : పర్యావరణం కోసం జీవన శైలిలో మార్పులు చేసుకోవాలని యర్రారెడ్డిపాలెం సర్పంచ్ డబ్బుగొట్టు మల్లి ఖార్జున చెప్పారు. మంగళ వారం ఉదయం పర్యావరణ హిత శైలి గురించి కార్యక్రమం నిర్వహిం చారు. ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని చెప్పారను. అటవిశాఖ అధికారులు కల్పిస్తున్న అవగాహన కార్యక్రమంలో తెలుసుకున్న విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సందరభంగా గ్రామస్తులు చేత ప్రతిజ్ఞ చేయించారు. బీట్ ఆఫీసర్ వై.శేషుబాబు, కె.సురేష్, వి. హనుమంతురావు,కె .మాల్యాద్రి,వి.వెంకటేశ్వర్లు ఉన్నారు.



గ్రామస్తుల చేత ప్రతిజ్ఞ చేయిస్తున్న అటవీ శాఖ అధికారులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి - లింగసముద్రం : మండలంలోని పెదపవని భళేరావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో 1983-88 వరకు 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకూ చదివిన పూర్వ విద్యార్థులు సోమవారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు షేక్ అబ్దుల్ హై అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడిశెట్టి మాధవరావు మాట్లాడుతూ సూమారు 35 ఏళ్ల తర్వాత తాము చదువుకున్న పాఠశాలల్లో అందరూ కలుసుకోవడం గొప్ప విషయమన్నారు. అనం తరం తమ తోటి పూర్వ విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయం గుర్తించి ముగ్గురికి 10వేలు చొప్పున అందజేశారు. ఉన్నత పాఠశాలకు 12 వేలు విలువ చేసే ప్రింటర్‌ను అందజేస్తామని తెలిపారు. హెచ్‌ఎంకు ఉమ్మడిశెట్టి మాధవరావుకు దుస్తులు పెట్టార. మెమొంటో అందజేసి సన్మానించారు. పూర్వ విద్యార్థులు ఏలూరి రామకృష్ణ, బొట్లగుంట హనుమంతురావు, చెరుకూరి ప్రసాద్‌రావు,మలిశెట్టి వాసు,ఏలూరి సుబ్బ రాయుడు, మందా లక్ష్మయ్య,ఎన్‌వి శ్రీహరి పాల్గొన్నారు.


ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

క్రీడాకారులకు రూ.10వేలు ప్రోత్సాహకం

ప్రజాశక్తి-కావలి



బాస్కెట్‌బాల్ క్రీడాపోటీల్లో రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానం సాధించిన క్రీడాకారులకు జనతా పేటలోని రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు స్వగృహంలో రూ.10 వేలు ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల వెస్ట్ గోదావరి జిల్లా పాలకొల్లులో జరిగిన 6వ యూత్ బాస్కెట్ బాల్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కావలిలో బాస్కెట్ బాల్ శిక్షకులు పి.జోసెఫ్ సుకుమార్, పర్యవేక్షణలో, కావలి నుండి, క్రీడా కారులు పాల్గొని, రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానం సాధించినట్లు తెలిపారు. క్రీడలలో, మన కావలి విద్యార్థులు, బాస్కెట్‌బాల్, పోటీలలో పాల్గొని, ప్రతిభ కనపరిచి, రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానం సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు చదువులో పాటు, క్రీడలలో, మరియు, అన్ని రంగాల్లో, బాగా రాణించి, ఉపాధ్యాయులకు, శిక్షకులకు, తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని ఆకాంక్షిస్తూ తెలియజేస్తున్నానని తెలిపారు. ప్రోత్సాహక బహుమతిగా రూ.10వేలు అందించామన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ నగళ్ల శ్రీనివాస్ కిరణ్ పాల్గొన్నారు.



వలంటీర్లే నిజమైన సేవకులు

ప్రజాశక్తి-ఉదయగిరి : ప్రజలకు ప్రభుత్వ పథకాలను చేరవేస్తున్న గ్రామ వాలంటీర్లే నిజమైన సేవకులని జెడ్‌పిటిసి మేకపాటి రాజారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని కుసుమాపల్లి, తిరుమలాపురం సచివాలయంలో సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర రెడ్డి, కల్లూరి శ్యామలదేవి కృష్ణారెడ్డి, కార్యదర్శి ఆవుల వెంకటరమణ అధ్యక్షతన ప్రారంభమైన గ్రామ వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన గ్రామ వాలంటీర్ వ్యవస్థ ఒకటో తేదీన సూర్యోదయానికి ముందే వృద్ధుల గడపకు పెన్షన్ కానుక ఇవ్వడంతో పాటు ప్రతి ప్రభుత్వ పథకాన్ని లంచాలు, వివక్ష లేకుండా లబ్ధిదారులకు చేరుస్తూ వారి కళ్లలో ఆనందం నింపుతున్న వాలంటీర్ల సేవలు అభినందనీయమన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల గడప వద్దకు చేర్చే నిజమైన ప్రజా సేవ చేస్తున్న వాలంటీర్లు నిజమైన సేవకులన్నారు. కుసుమాపల్లిలో ఒకరికి సేవారత్న, 12 మందికి సేవామిత్ర పురస్కారాలు రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ వాలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శ ప్రాయమని కొనియాడారు. అనంతరం వాలంటీర్లను సత్కరించి మెమెంటోలను నగదును అందజేశారు. కార్యక్రమంలో జెడ్‌పి కోఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్, ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్, ఇఒపిఆర్‌డి నరసయ్య, కార్యదర్శి కరీముల్లా, షరీఫ్, తేజ మాజీ సర్పంచ్ అంబటి సుబ్బారెడ్డి, బాలిబోయిన వెంకటేశ్వర్లు, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

ఎపిజెఎసి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మండలంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగస్తుల సంగం ఆధ్వర్యంలో సోమవారం రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు వై.రమణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎస్‌ను రద్దు పరిచి ఓపిఎస్‌ను పునరుద్ధరించాలన్నారు. ప్రతినెలా 1వ తేదీన జీతభత్యాలు చెల్లించేలా చట్టం చేయాలన్నారు. అన్ని శాఖలలో డిఎస్‌సి ద్వారా నియామకాలు చేసి కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు మెరుగైన జీతాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మల్లికార్జున, కోశాధికారి గంగాప్రసాద్, మహిళ కన్వీనర్ విజయనిర్మల, సహాయ బాయి, నారాయణరెడ్డి, జి.రామ్ బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు, ప్రభుత్వ ఉద్యోగులు తదితరులున్నారు.

చుక్కల భూముల సమస్యపై పోరాటం

ప్రజాశక్తి-కావలి : ఆంధ్రప్రదేశ్‌లోని రైతులకు చుక్కల భూములను పెనుభారంగా ఉండటంతో, రైతులు, చుక్కల భూములను అమ్ముకొనడానికి కానీ, బ్యాంకులలో లోను తెచ్చుకోవడానికి గానీ వీలుగాక రైతులకు పెనుభారంగా మారిన సమస్యపై జనసేన పోరాడుతుందని నాయకులు తెలిపారు. సోమవారం కావలి కలెక్టర్ ఆఫీసులో చుక్కల భూముల పోరాటయాత్రలో, ఆత్మకూరు ఇన్‌ఛార్జి నలిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో కావలి జనసేన జిల్లా కార్యదర్శి సమ్మను వెంకటసుబ్బయ్య కూడా స్పందన కార్యక్రమం సందర్భంగా, చుక్కల భూములపై కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు.

'కాకర్ల' ఆధ్వర్యంలో వైద్యసేవలు

ప్రజాశక్తి-సీతారామపురం : ఉదయగిరి నియోజకవర్గ టిడిపి నాయకుడు కాకర్ల సురేష్ స్థాపించిన కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని పొలంగారిపల్లి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న ప్రజలకు ఉచిత వైద్య సేవలను నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పలువురికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి, కంటి ఆపరేషన్ చేయిస్తామన్నారు.

ప్రతిభావంతులకు పురస్కారాలు

ప్రజాశక్తి-జలదంకి : సచివాలయాల వ్యవస్థలో పారదర్శకంగా విధులు నిర్వహించిన వాలంటీర్లకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిభా పురస్కారాలను అందజేసింది. అందులో భాగంగా సోమవారం అన్నవరం సచివాలయంలో ఆ గ్రామానికి చెందిన వాలంటీర్లకు వైసిపి నెల్లూరు జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు మండల ఉపాధ్యక్షులు పాలవల్లి మాలకొండారెడ్డి వారి సేవలను దర్శించి వారిని సన్మానించి సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఎం.ఇ.ఒ. గ్రామ నోడల్ ఆఫీసర్ కె.శ్రీధర్, సర్పంచ్ గుమ్మడి రమేష్, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, వెల్ఫేర్ శివకుమార్, సీఆర్‌పి ఎ.మాధవ, వీఆర్‌ఏ మల్లికార్జున, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భోజన ప్యాకెట్లు వితరణ

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం వడ్డె పాలెం నివాసులు ఆర్‌పి.మోహన్ వారి (కుమార్తె బిడ్డ) మనవడు పి.వెంకట విశాల్ పుట్టినరోజు సందర్భంగా శివరామ సుబ్బయ్య కాలనీలోని పేదలకు సయ్యద్ సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో బిర్యానీ ప్యాకెట్లు వితరణ చేశారు. కార్యక్రమంలో పుట్టినరోజు జరుపుకుంటున్న పి.వెంకట విశాల్, సంస్థ అధ్యక్షుడు సురేంద్ర తదితరులున్నారు.

అర్జీదారులకు భోజన ప్యాకెట్లు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమంలో అర్జీదారులకు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో భోజన పొట్లాలు, మంచినీటి సీసాలు పంపిణీ చేశారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నెల్లూరు జిల్లా గౌరవ అధ్యక్షులు, సీనియర్ పాత్రికేయులు ఓలేటి నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, రెడ్‌క్రాస్ నిర్వహిస్తున్న సేవా విభాగం కన్వీనర్ పేరూరి కొండలరావు ఈ కార్యక్రమానికి ఆర్థిక సహకారం అందించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరిరెడ్డి, యోగ విభాగం కన్వీనర్ పాలేనారెడ్డి, జీవిత సభ్యులు మధురాంతకం తదితరులు పాల్గొన్నారు.

సచివాలయంలో ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-అల్లూరు : మండలంలోని ఇస్కపల్లి సచివాలయంలో సోమవారం డిఎల్‌డిఒ కనకదుర్గ భవాని ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఉపాధ్యాయ ప్యాన్ భారత్, నాడు-నేడు, ఈకెవైసి, మత్స్యకార భరోసా, హౌసింగ్ తదితర వివరాలను పంచాయతీ కార్యదర్శి మురళీకృష్ణను అడిగి తెలుసుకున్నారు. పలు సమస్యలపై వచ్చే ప్రజలకు అధికారులు జవాబుదారీతనంగా ఉండాలని కోరారు.

సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-విడవలూరు : విడవలూరు మండల కార్యాలయ సమావేశంలో ఎంపిపి భావనమ్మ అధ్యక్షతన సోమవారం జరిగిన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు పాల్గొని మండలంలో తీసుకోవాల్సిన జాగ్రత్త గురించి ఎంపిడిఒ సుబ్రమణ్యం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ పంచాయతీలో కానీ నీటి కొరత లేకుండా పారిశుధ్య లోపం లేకుండా చూడాలని పంచాయతీ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

హైస్కూల్ ప్లస్‌కు అధ్యాపకుల నియామకం

ప్రజాశక్తి కొడవలూరు : మండలంలోని నార్తు రామాపాలెం హైస్కూల్ ప్లస్‌కు ఏడుగురు అధ్యాపకులను డిఇఒ ఆర్ గంగాభవాని నియమించారు. హై స్కూల్ ప్లస్‌కు అవసరమైన ఇంగ్లీష్, తెలుగు, మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ సబ్జెక్టులకు స్కూల్ అసిస్టెంట్లను నియమించినట్లు హెచ్‌ఎం ఎం.సత్యవతి తెలిపారు. ఈ నియామకాలపై ఎంఇఒ జి.వసంతకుమారి, హెచ్‌ఎం ఉపాధ్యాయులు డిఇఒకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

మీటర్ రీడర్లకు జీతాలు చెల్లించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ప్రతినెలా మీటర్ రీడర్లకు జీతాలు చెల్లించాలని యూనియన్ల నాయకులు పేర్కొన్నారు. సోమవారం ఆత్మకూరు ఎపిఎస్‌పిడిసిఎల్ డివిజన్ కార్యాలయం ఎదుట యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ , యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు జివి శివప్రసాద్ మాట్లాడుతూ ధర్నా ముఖ్య ఉద్దేశం కార్మికుల మీటర్ రీడర్స్ సంస్థ ఆర్థిక అభివృద్ధిలో భాగస్వామిమై పని చేస్తున్నారన్నారు. అటువంటి వారికి గత రెండు నెలల నుండి జీతాలు ఇవ్వలేదని తెలిపారు. పాత కాంట్రాక్టర్ పనిచేస్తూ ఆయన మారారని, కొత్త కాంట్రాక్టర్ వచ్చారు పాత కాంట్రాక్టర్ ఇవ్వాల్సిన బకాయిలు చెల్లించకుండానే ఆయనకు వేరే దగ్గర కాంట్రాక్టు అవకాశం కల్పించారని తెలిపారు. ఆయన మీటర్ రీడర్లకు రెండు నెలలుగా జీతాలు



నిరసన చేపడుతున్న మీటర్‌రీడర్లు

బకాయిలు ఇవ్వలేదని అదేవిధంగా 5 నెలల నుండి ఈపిఎఫ్ కట్టకుండా ఆయన వెళ్లిపోయాడని తెలిపారు. దీనిపై ఇక్కడ ఉన్న డివిజనల్ ఇంజనీరుకు వినతిపత్రం అందజేశారు. ఆ వినతిపత్రాన్ని పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా దాదాపు నెలయినా ఇప్పటివరకు పరిష్కారం కాకపోవడం దారుణమన్నారు. ప్రతినెలా 5వ తేదీ లోపు మీటర్ రీడర్లకు జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అదేవిధంగా ప్రతినెలా ఈపిఎఫ్ చెల్లించిన తర్వాతనే కాంట్రాక్టు బిల్లు పెట్టుకునేందుకు చట్టం ఉందని తెలిపారు. ఈపిఎఫ్ చెల్లించుకుని చెల్లించిన రసీదులను డివిజన్ కార్యాలయానికి సమర్పిస్తే అప్పుడు కార్మికులు బిల్లు పెట్టుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈపిఎఫ్ కట్టకుండానే ఆయన ఎలా బిరుదులు చేసుకున్నాడనేది అర్థం కాని పరిస్థితిలో ఉందన్నారు. ఈ విషయాన్ని సిఐటియుగా తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. భవిష్యత్తులో కార్మికులకు ఈపిఎఫ్ సమస్య రాకుండా ప్రతినెలా ఈపిఎఫ్ కట్టుకొని వచ్చిన తర్వాత బిల్లు పెట్టే విధంగా కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ డివిజన్ అధ్యక్షులు విజయరామిరెడ్డి కార్యదర్శి బాల కొండయ్య, సిఐటియు మండల అధ్యక్షులు కొండమూరి హజరత్తయ్య, కాంట్రాక్ట్ వర్కర్స్ గౌరవాధ్యక్షులు మహేష్, మీటర్ రీడర్స్ ఎం మోహన్ రావు, ఖాజా మొహి,ద్దీన్ నాగరాజు, సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' హామీ నిధులు గోల్‌మాల్..

- ఫీల్డ్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోవాలని సిపిఐ డిమాండ్

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

పేదవారు వినియోగించుకోవాల్సిన ఉపాధి హామీ పనులను సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లకు, ప్రభుత్వ ఉద్యోగస్తులకు, బడా భూస్వాములకు ఉపాధి హామీ నగదు బదిలీ చేసి ప్రభుత్వ ఖజానాను కాజేసిన నిడుముసలి ఫీల్డ్ అసిస్టెంట్‌పై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని సిపిఐ నేత ఎస్‌కె షానాజ్ డిమాండ్ చేశారు. సోమవారం నిడుముసలి ఉపాధి హామీ పనుల కూలీలతో ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ నాగేంద్రబాబుకు నిడుముసలి గ్రామస్తులు తమ గోడు వినిపించుకుంటూ వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ తమ గ్రామంలో పనిచేసే కూలీలకు ఉపాధి పనులు కల్పించకుండా ఫీల్డ్ అసిస్టెంట్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లకు, ప్రభుత్వ ఉద్యోగస్తులకు, బడా భూస్వాములకు జాబ్‌కార్డ్ కల్పించి పని



ఎంపిడిఒకు వినతినిస్తున్న సిపిఐ నాయకులు

చేయకుండానే ఉపాధి హామీ నగదును దుర్వినియోగం చేశారని ఆరోపించారు. గత రెండు సంవత్సరాలుగా ఆరు లక్షల పైచిలుకు ఉపాధి హామీ నిధులను స్వాహా చేశారని ఆరోపించారు. పలుమార్లు ఎన్‌ఆర్‌జిఇఎస్ ఎపిఒకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని వాపోయారు. వెంటనే ఉన్నతాధికారులు చొరవచూపి ఫీల్డ్ అసిస్టెంట్‌పై తగు చర్యలు తీసుకోవాలన్నారు. తమకు వెంటనే పని కల్పించాలని లేనిపక్షంలో కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తామన్నారు.

క్రైం కార్నర్

ఐదుగురు నిందితులు అరెస్ట్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

అడవి జంతువులను చంపేందుకు 11 కెవి విద్యుత్ స్తంభం నుంచి అక్రమంగా విద్యుత్ తీగలను ఏర్పాటు చేయడంతో తెలియక ఆత్మకూరు శాంతినగర్ చెందిన నక్కా తిరుపతయ్య విద్యుత్ షాక్ గురై మృతి చెందిన విషయం అందరికీ విధితమే. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని ముమ్మర దర్యాప్తు చేసి ఐదుగురు వ్యక్తులు ఇలా అక్రమంగా విద్యుత్ తీగలను ఏర్పాటు చేశారని గుర్తించి అరెస్టు చేశారు. ఈ మేరకు ఆత్మకూరు సిఐ కార్యాలయంలో డి.ఎస్.పి కోటారెడ్డి ఇన్‌ఛార్జి సిఐ రవి నాయక్ సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. డిఎస్పి కోటారెడ్డి మాట్లాడుతూ నక్క తిరుపతయ్య పందులను మేపుకొని జీవిస్తుంటాడు. ఈ క్రమంలో గురువారం రాత్రి రెండు పనులు తప్పించుకోవడంతో తన మిత్రుడు నక్క వెంకటేశ్వర్లతో కలిసి వాటిని వెతుక్కుంటూ శాంతినగర్ ఉత్తరం వైపు స్మశాన వాటిక వైపు వెళ్ళాడు. అయితే ఈ సమీపంలో కొందరు బొగ్గుబట్టీలు వద్ద అడవి జంతువులను చంపేందుకు 11 కేవీ విద్యుత్ స్తంభం నుంచి అక్రమంగా విద్యుత్ తీగలు ఏర్పాటు చేశారు. పందులను వెతుక్కునే క్రమంలో ఆ విద్యుత్ తీగ తగిలి తిరుపతయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయాన్ని వెంకటేశ్వర్లు బంధువులకు తెలపడంతో వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు విచారణ చేసి అక్రమంగా విద్యుత్ తీగలు ఏర్పాటుచేసిన కనుకూరుపల్లికి చెందిన ఇండ్ల సీనయ్య తిమ్మసముద్రం కు చెందిన ఏలూరు శ్రీనివాసులు మొగుళ్లూరుకు చెందిన మేకల మహేష్ వందూరు గుంటకు చెందిన సోమ సీనయ్య చేజర్లకు చెందిన గంధళ్ల వెంకటరమణయ్య అనే ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. కోర్టుకు హాజరు పరిచారు. ప్రత్యేకంగా దర్యాప్తు చేసి నిందితులను గుర్తించిన ఇన్‌ఛార్జి సిఐని ఆత్మకూరు ఎస్సైలు డిఎస్పి అభినందించారు. ఎస్ఐలు సాయిప్రసాద్, రాజేష్ తదితరులున్నారు.

100 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

ప్రజాశక్తి-కొడవలూరు : నాటు సారా కాస్తుండగా అజ్ఞాత వ్యక్తుల సమాచారం మేరకు కోవూరు ఎస్ఇబి అధికారులు దాడి చేసి 100 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేయడంతో పాటు రెండు లీటర్ల నాటుసారా ఐదు కిలోల బెల్లం స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటన మండలంలోని నాయుడుపాలెం మధిర గవ్వలపాలెంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది ఎస్ఈబి సిఐఆర్ నరహరిరావు తెలిపిన వివరాలు మేరకు.. గమళ్లపాలెంలో నాటు సారా కాస్తున్నట్లు అజ్ఞాత వ్యక్తులు సమాచారం ఇవ్వడంతో ఆదివారం రాత్రి గమళ్లపాలెం వద్ద సిబ్బందితో పాగా వేశారు. ఇక్కడి సూరగాని యానాదయ అనే వ్యక్తి ఇంటిలో నుంచి పొగ వస్తుండడాన్ని గుర్తించి ఆ ఇంటిలో తనిఖీ చేశారు. సూరగాని యానాదయ్య మూడు కుండలు ఒకదానిపై ఒకటి వంతున పొయ్యిపై పెట్టి సారా కాస్తున్నారు. వెంటనే అక్కడ తనిఖీ చేయగా రెండు డమ్ములతో 100 లీటర్ల బెల్లం ఊట ప్లాస్టిక్ బాటిల్ లో రెండు లీటర్లు నాటు సారా సంచిలో ఐదు కిలోల బెల్లం ఉన్నట్లు గుర్తించి ఓటను ధ్వంసం చేశారు. నాటు సారాను బెల్లంను స్వాధీనం చేసుకుని నిందితుడ్ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎక్కడైనా నాటు సారా కాస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే 9440902524 ఫోన్ నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వ్యక్తుల పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా ఆ వ్యక్తులకు నగదు ప్రోత్సాహకం అందజేస్తామని స్పష్టం చేశారు. ఎస్ఐ టి.శ్రీనివాస్, కానిస్టేబుల్ శ్రీనివాసులు, ఎంజి కే.రాజు పాల్గొన్నారు.

కత్తితో దాడి వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి-కోవూరు : ఒరిస్సా రాష్ట్రం నుంచి ఇటుక బట్టీలలో పని చేసేందుకు వచ్చిన కూలీల నడుమ తలెత్తిన చిన్న వివాదం కత్తి పోట్లకు దారి తీసి ఒకరి మరణానికి కారణమైంది. మండలంలోని పడుగుపాడు గ్రామం జమ్మిపాలెం ఇటుక బట్టీలలో ఈ సంఘటన చోటు చేసుకుంది. మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించిన కోవూరు పోలీసులు హంతకుడిని అదుపులోకి తీసుకున్నారు. సిఐ రామకృష్ణారెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రెండు లారీలు ఢీ

- తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి-మర్రిపాడు మండలంలోని మరియవరం సమీపంలో సోమవారం నెల్లూరు-ముంబై జాతీయ రహదారిపై రెండు లారీలు ఢీ కొన్నాయి. నెల్లూరు నుండి బళ్లారికి బొగ్గులోడుతో వెళ్తున్న లారీ, బళ్లారి నుండి ఐరన్ మట్టితో కృష్ణపట్నం వెళ్తున్న లారీని ఎదురుగా వచ్చి ఢీకొనగా అప్రమత్తమైన డ్రైవర్ తప్పించబోయి మట్టిలారీ అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో రెండు లారీల డ్రైవర్లు సురక్షితంగా బయటపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేశారు.

గ్రావెల్ మాఫియాపై మాలేపాటి ధ్వజం

ప్రజాశక్తి-కావలి

కావలి నియోజకవర్గంలో అడూఅదుపు లేకుండా జరుగుతున్న గ్రావెల్ మాఫియాపై చర్యలు ఎందుకు చేపట్టడం లేదంటూ కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. సోమవారం అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి, టిడిపి కార్యాలయం నుండి కావలి రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయానికి చేరుకున్నారు. ఆర్‌డిఒ వి.కె.శీనా నాయక్‌ను కలిసి కావలిలో జరుగుతున్న గ్రావెల్ అక్రమ రవాణా గురించి వివరించారు. తాను ప్రజల పక్షాన ఈ సమస్యపై పోరాడేందుకు, తమకు ఈ విషయాన్ని తెలియజేసేందుకు వచ్చానని త్వరితగతిన దీనిపై చర్యలు తీసుకొని నేరస్తులను కఠినంగా శిక్షించాలని కోరారు. అలాగే ఈ గ్రావెల్ మాఫియా గురించి మైనింగ్ అధికారులు ఎందుకింత నిర్లక్ష్యంగా ఉన్నారో అర్థం కావడం లేదన్నారు. ఈ సమస్యను పరిష్కరించేంత వరకు తాను ఇక్కడి నుంచి వెళ్లనని ఆర్‌డిఒ ఆఫీస్ ఎదుట బైఠాయించారు. ఎలాంటి అనుమతులు లేకుండా అధికార వై.సి.పి నాయకులు చేస్తున్న గ్రావెల్, మట్టి, ఇసుక సహజ వనరుల దోపిడీ యథేచ్ఛగా సాగుతుందని పత్రికా విలేకరుల సమక్షంలో తెలిపారు. ప్రభుత్వానికి కోట్లాది రూపాయలు ఆర్థిక నష్టం జరుగుతుందన్నారు. కావలి మండలంలోని రుద్రకోటలో 100 అడుగుల లోతు వరకు మట్టి తవ్వి, రాత్రింబవళ్లు వందలాది టిప్పర్లు, పదికి పైగా జె.సి.బి.లతో అక్రమంగా తరలిస్తున్నారని ఈ



ఆర్‌డిఒతో మాట్లాడుతున్న సుబ్బానాయుడు

విషయాలన్నీ అధికారులకు తెలియదా.. అని ప్రశ్నించారు. బోగోలు మండలంలో కూడా ఇదేపరిస్థితి కొనసాగుతుందని, ఈ ఆగడాలను అక్రమ కార్యక్రమాలను నిలువరించాల్సిన అధికార యంత్రాంగం, మైనింగ్ డిపార్ట్మెంట్, చోద్యం చూస్తుందని విమర్శించారు. కావలి నియోజక వర్గంలో జరుగుతున్న గ్రావెల్ మాఫియా అక్రమాల పై ప్రతి నిత్యం పేపర్లు, టీవీలలో వస్తున్న భాద్యత గల అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు. ఈ మాఫియా గుట్టురట్టు తేల్చేంత వరకు తాను ప్రజల పక్షాన ఉంటూ నిరంతరం పోరాటం చేస్తానని తెలియజేశారు. అనంతరం ఆర్‌డిఒ వి.కె.శీనా నాయక్‌కు కావలి నియోజక వర్గంలో జరుగుతున్న గ్రావెల్ మాఫియాను అడ్డుకోవాలని వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మన్నవ రవిచంద్ర, పోతుగంటి శ్రీకాంత్, దావులూరు దేవకుమార్, అక్కిలిగుంట సూర్యప్రకాష్ రావు, జ్యోతి బాబురావు, ఉప్పుటూరు బాలగురు స్వామి, శానం హరి, తదితరులు పాల్గొన్నారు.

రైల్వే అభివృద్ధికి సహకరించండి

ప్రజాశక్తి-బిట్రగుంట

కరోనా సమయంలో రైల్వేశాఖ బిట్రగుంట రైల్వే స్టేషన్‌లో నిలుపుదల గల రైళ్లను ఎత్తివేయడంపై బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ, జై భీమ్ అంబేద్కర్ సేవాదళ్ ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావును ఆయన స్వగృహంలో సోమవారం కలిసి బిట్రగుంట రైల్వే సమస్యలపై వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ, జై భీమ్ అంబేద్కర్ సేవాదళ్ వ్యవస్థాపక అధ్యక్షులు, షేక్.నూరుద్దీన్, బత్తుల రవిచంద్ర, మాట్లాడుతూ రైల్వే సమస్యలను, కరోనా సమయంలో బిట్రగుంటలో నిలుపుదల ఉన్న బొకారో, అండమాన్, కాకినాడ తిరుపతి ప్యాసింజర్, రైళ్లను యథావిధిగా కొనసాగించాలని, ఇంటర్సిటీ, జన శతాబ్ది ఎక్స్‌ప్రెస్‌లను బిట్రగుంటలో నిలుపుదల కల్పించాలని కోరారు. అందుకు స్పందించిన రాజ్యసభ సభ్యుల బీద మస్తాన్ రావు, తనతో పాటు తన సహచరుల నుండి కూడా రైల్వే శాఖపై ఒత్తిడి తీసుకొచ్చి బిట్రగుంటకు న్యాయం చేస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో పోతల సీనయ్య, బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ ప్రతినిధులు, జై భీమ్ అంబేద్కర్‌సేవాదళ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

వలంటీర్లకు పురస్కారాలు

ప్రజాశక్తి బిట్రగుంట

బోగోలు మండలం 16 పంచాయతీల్లో మేజర్ పంచాయతీల్లో రెండు అయినా బోగోలు, విశ్వనాథరావుపేట, కోవూరుపల్లి పంచాయతీలలో సేవావజ్ర పురస్కారాలకు కార్యక్రమంలో ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు పాల్గొని వలంటీర్లకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు వాలంటరీ వ్యవస్థను తీసుకొని వచ్చారని, ప్రజలకు కావాల్సిన సేవలను వాలంటరీల ద్వారా ఇంటి వద్దకే పంపించి సేవ చేస్తున్నారని, ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఫలాలను అందించే విధంగా మండలంలోని అధికారులు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, జెడ్‌పిటిసి కీర్తన, మండల అధ్యక్షురాలు సుజాత, ఉపాధ్యక్షురాలు మద్దిబోయిన పద్మమ్మ, సర్పంచ్‌లు పి అనిత, గండూరి మంజుల, ఉపసర్పంచ్ పెండ్లి వెంకటేశ్వర్లు, ఎంపిటిసిలు ఏకే సుందర్ రాజ్, నాయబ్ రసూల్, మేకల శ్రీను, నాయకులు డేవిడ్ పాల్, తోటపల్లి సాగర్, సురేష్, మద్దిబోయిన శేఖర్, పి.రవీందర్‌రెడ్డి, పాపయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన వలంటరీ వ్యవస్థ భారతదేశానికి ఆదర్శంగా ఉందని ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి అన్నారు. వలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా ఆయన కోవూరు తాలూకా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు.వాలంటీర్లకు సన్మానం చేసి సేవ పుష్కరాలను అందించి అభినందించారు. రాష్ట్ర వ్యవసాయ సహాయక మండల సభ్యులు దొడ్డం రెడ్డి నిరంజన్ బాబు రెడ్డి, ఎఎంసి చైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, మండల కన్వీనర్ నలుబోలు సుబ్బారెడ్డి, ఎంపీపీ పార్వతి జెడ్‌పిటిసి కవరగిరి శ్రీలత, వైస్ ఎంపీపీ శివుని నరసింహారెడ్డి, సచివాలయ కన్వీనర్ కె.ప్రసాద్ పాల్గొన్నారు.

ఉపకరణాల శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

కేంద్ర ప్రభుత్వ సామాజిక న్యాయం, సాధికారిత మంత్రిత్వ శాఖ, అలింకో వారి ఆధ్వర్యంలో ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి, ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం వారి సహకారంతో ఆత్మకూరు జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించిన ఉపకరణాల గుర్తింపు శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆత్మకూరు ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి జెడ్‌పిటిసి ప్రసన్న లక్ష్మి, మున్సిపల్ చైర్ పర్సన్ జి.వెంకట రమణమ్మ, వైస్ చైర్మన్ షేక్ సర్దార్, మున్సిపల్ కమిషనర్ బల్లి నాగేశ్వరరావు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరానికి ఆత్మకూరు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుండి దివ్యాంగులు ఈ గుర్తింపు శిబిరంలో పాల్గొని ఉపకరణాల కోసం తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని పలు మండలాల నుండి మొత్తం 170 మంది దివ్యాంగులకు పరీక్షలు నిర్వహించి రూ.21,10,494ల విలువైన 238 వికలాంగ ఉపకారణాల కోసం గుర్తించినట్లు సంక్షేమ శాఖ ఎడి ఎస్ అక్బర్ అలీ తెలిపారు. ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి తమ ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం ద్వారా ఈ ఉపకరణాల గుర్తింపు శిబిరానికి తమ తోడ్పాటును అందించినట్లు వివరించారు. శిబిరానికి విచ్చేసిన వికలాంగులు, వారి సహాయకులకు, వైద్య బృందానికి, అలింకో సిబ్బంది, అధికారులకు ఎంఎల్ఎ మౌలిక సదుపాయాలు కల్పించి శిబిరాన్ని విజయవంతం చేశారు. ఎంపిడిఒ శ్రీనివాసులు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాముడూరు సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్ సూరా భాస్కర్ రెడ్డి, ఐవి రమణారెడ్డి, కొప్పోలు చిన్నపరెడ్డి, నోటీ వినయ్ కుమార్ రెడ్డి, సయ్యద్ జమీర్, ముని రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'మాలేపాటి' హౌస్ అరెస్ట్

ప్రజాశక్తి-కావలి

టిడిపి కార్యాలయం వద్ద కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడుని పోలీసు అధికారులు గృహ నిర్బంధం చేశారు. సోమవారం పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసుకున్న సందర్భంగా విచ్చేసిన మాలేపాటిని చుట్టుముట్టారు. నిరంతరం ప్రజల సమస్యలపై పోరాటం చేయడం తప్పా.. అంటూ సుబ్బానాయుడు పోలీసులను ప్రశ్నించారు. కావలి నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం తాను ఎక్కడికైనా వెళ్లడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. ఎటువంటి పోరాటమైనా చేస్తానని వెల్లడించారు.

'గడపగడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-అల్లూరు

మండలంలోని పల్లిపాడు గ్రామంలో సోమవారం కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన గ్రామానికి విచ్చేయడంతో ప్రజలు ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల తీరు తెన్నులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 14 ఏళ్లపాటు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి చేసిన మేలేమీ లేదని ఎద్దేవా చేశారు. తహశీల్దార్ చంద్రశేఖర్, నగర పంచాయతీ కమిషనర్ ఫణికుమార్, ఎంపిపి దర్శిగుంట శశిరేఖ, నాయకులు దండా కృష్ణారెడ్డి, కోడూరు సాధక్‌కుమార్ రెడ్డి, నీలం సాయికుమార్, సిహెచ్ శ్రీనివాసులు తదితరులున్నారు.

కౌన్సిలింగ్ సెంటర్‌గా 'పాలిటెక్నిక్'

ప్రజాశక్తి-కావలి

కావలి (రుద్రకోట) ప్రభుత్వ పాలిటెక్నిక్‌ను ఈ సంవత్సరం నుండి "టెక్నికల్ ఎడ్యుకేషన్ కౌన్సిలింగ్ కేంద్రం"గా అప్‌గ్రేడ్ చేశారు. కావలి పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుశీల్‌కుమార్‌ప్రియా అభ్యర్థన మేరకు రాష్ట్ర టెక్నికల్ ఎడ్యుకేషన్ చదలవాడ కమిషనర్ చదలవాడ నాగారాణి ఐఎఎస్ ఈ నిర్ణయం చేపట్టారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు చక్కగా ఉపయోగించు కోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని కల్పించిన ప్రభుత్వానికి, అధికారులకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుశీల్‌కుమార్‌ప్రియా కృతజ్ఞతలు తెలిపారు.

వడదెబ్బ నివారణపై అవగాహన

ప్రజాశక్తి-కావలి : సామాన్య ప్రజలెవ్వరూ వడదెబ్బ బారిన పడకుండా, వారిలో అవగాహన పెంచే బాధ్యత స్వచ్ఛంద సంస్థలు చేపట్టాలని కావలి ఆర్‌డిఒ వికె శీనానాయక్ పిలుపునిచ్చారు. సోమవారం తన ఛాంబర్లో రెడ్‌క్రాస్ రూపొందించిన "వడదెబ్బ అవగాహన" గోడపత్రికలను ఆర్‌డిఒ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్నీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలతో పాటు గ్రామ, వార్డు సచివాలయాలు, బహిరంగ ప్రదేశాలలో, వాయిస్ మెసేజ్‌ల ద్వారా సామాజిక మధ్యమాలలో విస్తృత ప్రచారం నిర్వహించాలని, తద్వారా వడదెబ్బ ప్రాణనష్టాలను నియంత్రించాలని ఆర్‌డిఒ శీనానాయక్ వివరించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా వైస్‌చైర్మన్ దామిశెట్టి సుధీర్ నాయుడు, జిల్లా పాలక మండలి సభ్యులు కలికి శ్రీహరిరెడ్డి, కావలి శాఖ చైర్మన్ డాకారపు రవిప్రకాష్, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు పంపిణీ

ప్రజాశక్తి-కొడవలూరు : మండలంలోని కమ్మపాలెంలో ఉపాధి కూలీలకు కొడవలూరు పిహెచ్‌సి వైద్య సిబ్బంది సోమవారం ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎం ఎల్ హెచ్ పి కే పద్మజ మాట్లాడుతూ వేసవి తీవ్రత దృష్ట్యా ఉపాధి కూలీలు వడదెబ్బ బారిన పడకుండా ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ లు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ ఎస్ బి పద్మజ, హెచ్ ఏ లు టి రాధమ్మ, సిహెచ్ సుధాకర్, ఆశ కార్యకర్త డి రాజేశ్వరి పాల్గొన్నారు.

సమస్యల్లో 'ఉపాధి' కూలీలు

- అందని వేసవి భత్యం - పత్తా లేని పనిముట్లు

- కనిపించని మెడికల్ కిట్లు - అందుబాటులో లేని వాటర్ క్యాన్లు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని ఉపాధి హామీ పథకం కూలీలు పనిచేసే ప్రదేశంలో సమస్యలు కోకొల్లలుగా ఉన్నాయి. మండలంలోని 19 పంచాయతీలోని కూలీలకు టెంట్లు లేక ఎండ తీవ్రత తట్టుకో లేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఉదయం 6గంటల నుంచి 10 గంటల వరకు పనులు చేస్తున్నారు. మండలంలోని 19 పంచాయతీలలో 300 ఉపాధి హామీ గ్రూపులు ఉన్నాయి. ఒక్కొక గ్రూపులో 20మంది వంతున 6000మంది ప్రతిదినం ఉపాధి హామీ పనులు చేస్తున్నారు. అయితే పనులలో ప్రమాదవశాత్తూ ఏదైనా అవాంతరం జరిగితే మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచలేదు. ప్రమాదం జరిగితే కూలీల సమస్యలు ఎవరికి తెలుపుకోవాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారు. గతంలో కూలీలకు గడ్డపారలు, చలగపార, తదితర పనిముట్లను ప్రభుత్వమే కూలీలకు అందించేది కానీ, పనిముట్లు ప్రభుత్వం అందించడం లేదు. కూలీలు తమ సొంత పనిముట్లతో పనులు చేసుకోవాల్సి వస్తుందని పలువురు కూలీలు వాపోతున్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా కనీసం వాటర్ క్యాన్లను కూడా అందించడం లేదు. కూలీలు తమ సొంత బాటిళ్లలో నీటిని తెచ్చుకొని తమ అవసరాలను తీర్చుకుంటున్నారు. వడదెబ్బ తగలకుండా ఒఆర్‌ఎస్ ప్యాకెట్లను అందించేవారు. ప్రస్తుతం ఒఆర్‌ఎస్ ప్యాకెట్లు అంటేనే కూలీలకు తెలియని పరిస్థితి. వేసవి భత్యం కూలీలకు అందించేవారు కానీ అందించడం లేదు. ఉపాధి హామీ కూలీలకు కూలీ ఇచ్చి వసతులు అన్ని తీసివేశారు. దాంతో కూలీలు ఇబ్బందులు పడుతూ చేసేది లేక ఎండ వల్ల భయట పనులు లేక కూలీలు ఉపాధి హామీ పనులకు వెళుతున్నామని పలువురు కూలీలు వాపోతున్నారు.



మండుటెండలో పనిచేస్తున్న ఉపాధికూలీలు

చందులూర్ పాడు గ్రామానికి చెందిన జీ కొండస్వామి మాట్లాడుతూ ఉపాధి హామీ పనులలో కనీస వసతులు కల్పించాలని కోరారు. ఎండ తీవ్రతను తట్టుకోలేకపోతున్నాము.

ఎఎస్‌పేటకు చెందిన సద్దాం మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు ప్రభుత్వం వెంటనే వేసవి అలవెన్సు అందించి ఆదుకోవాలన్నారు. కూలీలకు రూ.275 రూపాయల కూలీ అందించాలని కోరారు.

భూ కుంభకోణాలపై ప్రభుత్వంపై పోరాటం చేస్తాం..

- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు

ప్రజాశక్తి-కావలి

అవినీతి భూ కుంభకోణాలపై పోరాటం చేస్తామని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు తెలిపారు. బిజెపి కావలి పట్టణ అధ్యక్షులు కుట్టు బోయిన బ్రహ్మానందం అధ్యక్షతన, నెల్లూరు పార్లమెంటు జిల్లా అధ్యక్షులు గుండ్లపల్లి భరత్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం కావలి పట్టణంలోని మన్నెం గోపాలకష్ణారెడ్డి కళ్యాణ మండపంలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో కార్యవర్గ సమావేశాలు నిర్వహి స్తున్నామని తెలిపారు. ముఖ్యంగా మూడు అంశాలపై చర్చించామన్నారు. మండల స్థాయి అసెంబ్లీ స్థాయిలో స్థానికంగా జరిగిన అవినీతిపై ఛార్జ్‌షీటు దాఖలు చేయాలని తెలిపారు. మోడీ ప్రభుత్వం తొమ్మిదేళ్లు పూర్తయిన సందర్భంగా చేయాల్సిన కార్యక్రమాల గురించి చర్చించారు. బూత్ స్వశ క్తీకరణ అభియాన్ లో భాగంగా బూత్ స్థాయిలో పార్టీ బలోపేతం గురించి చర్చించారు. అసెంబ్లీ స్థాయిలో ఛార్జ్‌షీటు వేయడం సర్పంచులు కేటాయించిన నిధుల దుర్వినియోగంపై గ్రామస్థాయిలో జరిగిన అవినీతిపై ఛార్జ్‌షీట్ వేయాలని పార్టీ శ్రేణులకు తెలిపారు. కావలి అసెంబ్లీ నియోజకవర్గంలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అవినీతి, అరాచకాలు దౌర్జన్యాలపై అక్రమ కేసులు, గ్రావెల్ మాఫియా, అధికార దుర్విని యోగం మొదలగు వాటిపై ఛార్జ్ షీటు దాఖలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నెల్లూరు జిల్లా ఇన్‌ఛార్జి కోలా ఆనంద్, కందుకూరు వెంకట సత్యనారాయణ, సన్నపురెడ్డి సురేష్ రెడ్డి, మాజీ ఎంఎల్‌సి నారాయణరెడ్డి, పి.సురేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.